

## గాంధీ చిత్రాన్ని వీక్షించిన 2884 మంది విద్యార్థులు

### జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్ధన్ రావు

కరీంనగర్ ఆగష్టు 16(వాయిస్ టుడే )జిల్లాలోని 6 సినిమా థియేటర్లలో గాంధీ చలన చిత్రాన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల కోసం ప్రదర్శించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్ధన్ రావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర, శ్రీనివాస, మమత థియేటర్లలో, హుజురాబాద్ లో నటరాజ్, జమ్మికుంటలోని అన్నపూర్ణ, మురళి థియేటర్లలో గాంధీ చిత్రాన్ని ప్రదర్శించగా 2884 మంది విద్యార్థినీ విద్యార్థులు వీక్షించినట్లు తెలిపారు. గాంధీ చిత్రం వీక్షించే విద్యార్థుల కోసం మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు పలు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### -ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



కరీంనగర్ ఆగష్టు 16(వాయిస్ టుడే )క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని, తద్వారా చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఆల్ఫోర్స్ ఇండిపెండెన్స్ డే క్రికెట్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులను పరిచయం చేసుకున్నారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ పోటీలను మన దేశ స్వాతంత్ర్య సమరయోధుల స్మృతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విభాగాలలో తేజస్ విభాగం విద్యార్థులు చాలా అత్యుత్తమంగా టీమ్ స్ఫూర్తిని ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. త్వరలో ఎస్ జీ ఎఫ్ వారు నిర్వహించబోయే వివిధ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలలో సుమారు 550 మంది విద్యార్థులు పాల్గొని వారి శైలిని ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో సత్తా చాటాలి

### జూడో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ

కరీంనగర్ ఆగష్టు 16(వాయిస్ టుడే )రాష్ట్ర స్థాయి జూనియర్స్ జూడో పోటీల్లో జిల్లా జట్లు ప్రతిభ చూపి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి అన్నారు. కరీంనగర్ మంకమ్మతోటలోని స్థానిక సాయి మానేరు పాఠశాలలో జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో, మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో జిల్లా స్థాయి జూనియర్స్ జూడో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో జూడో క్రీడకు విశేష ఆదరణ ఉందన్నారు. ఈనెల 19, 20వ తేదీల్లో 8వ రాష్ట్రస్థాయి జూనియర్స్ పురుషుల, మహిళల జూడో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీలకు తెలంగాణ వ్యాప్తంగా సుమారు 380 మంది క్రీడాకారులు 50 మంది కోచ్ లు. మేనేజర్లు, రెఫరీలు హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ జట్లకు ఎంపిక చేయనున్నట్లు, బంగారు పతకం సాధించిన క్రీడాకారులను ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 1 వరకు న్యూ ఢిల్లీలోని కేడీ జాదవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్, జూడో సంఘం సంయుక్త కార్యదర్శి ఎల్వీ రమణ, జూడో సంఘం బాధ్యులు సత్యనారాయణ, గోలి సుధాకర్, నేదునూరి శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఈనెల 23న ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

### మెదక్ జిల్లా ఎంపీపీలపోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ




మెదక్ ఆగష్టు 16 వాయిస్ టుడే న్యూస్ :- మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో సాయి కృష్ణ గార్డెన్లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది .. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , ఎమ్మెల్యే మదన్ రెడ్డి. మహిళా చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి , మెదక్ జిల్లా ఎంపీపీలపోరం అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ , గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఎంపీటీసీలు సర్పంచులు అనంతరం మెదక్ జిల్లా ఎంపీపీలపోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ ఈ నెల 23 వ తేదీ రోజున మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పి కార్యాలయం లు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఘన స్వాగతం పలకాలని మన మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు ప్రజా ప్రతినిధులమంతా కలిసి సమిష్టి కృషితో కార్యకర్తలు జన సమీకరణ చేయాలని ఇచ్చిన టార్గెట్ కంటే ఇంకా ఎక్కువ జనాలు సమకూర్చే విధంగా ప్రణాళిక చేసుకుందామని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున జనంతో తరలివెళ్లి సభను విజయవంతం చేద్దామని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమంలో దూసుకెళ్తూ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసి దళిత బంధు వితంతు పింఛన్.కల్యాణ లక్ష్మి .షాదీ ముబారక్ .మిషన్ భగీరథ. మిషన్ కాకతీయ ఇలా ఎన్నో పథకాలను సఫలీకృతం చేస్తూ ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు ఏ ఎంపీటీసీలు సర్పంచులు , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామాల అధ్యక్షులు వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు బి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలి

### బంజరులు సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం

### గంగుల కమలాకర్ వెల్లడి



కరీంనగర్ రూరల్, ఆగస్ట్ 16( వాయిస్ టుడే): చింతకుంట గ్రామంలోని శాంతినగర్ లో సేవా ఘడ్ గుట్టపై శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ మేరమ్మ ఆలయం వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించే బంజారా తీజ్ (బతుకమ్మ) ఉత్సవాల్లో భాగంగానిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ విచ్చేసి సేవాలాల్ మేరమ్మ పూజా కార్యక్రమం భోగ్ బండార్ ఉత్సవాలులో పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా సమావేశంకు ఎంపిటిసి భూక్యా తిరుపతినాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన గంగుల కమలాకర్ మాట్లాడుతూ తరతరాలుగా లంబాడి ప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఎలాంటి అనారోగ్యాల గురికాకుండా ఉండాలని పెళ్లి కానీ బంజారా ఆడబిడ్డలకు మంచి వరుడు దొరకాలని శ్రీ సేవాలాల్ మేరమ్మ దేవతలను కొలుచుకుంటూ జరుపుకునే పండుగ బతుకమ్మ తీజ్ ఉత్సవాలని అన్నారు. బంజారా ప్రజలు అంటే భారతదేశంలో ఉన్న బంజారులే కాదు ప్రపంచంలో ఉన్న బంజారా ప్రజలందరూ ఒకే సాంస్కృతి సాంప్రదాయాన్ని వేషాధారణ భాష కలిగి ఉంటారని వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న ఈ ప్రజలు అడవులలో ఉండే చెట్లు కొమ్మలు రాళ్లను దేవుడుగా భావించి పూజలు నిర్వహిస్తారని అన్నారు.

సేవాలాల్ మహారాజ్ ఒక లంబాడ జాతికే గురువు కాదు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే అహింసా మార్గాన్ని ఎంచుకొని ఎలాంటి మత్తు పానీయాలు చెడు అలవాట్లు లేకుండా తత్వవర్తన కలిగి ఉండి పనిచేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి ప్రజలందరికీ సన్మార్గంలో బోధించిన మహానీయుడు సంత్ సేవాలాల్ మహారాజని వారు మీరామా యాడికి భక్తుడని అన్నారు అందుకోసమే సేవాలాల్ మహారాజ్ ఒక లంబాడా జాతి కాదు యావత్ ప్రపంచంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు దశ దిశ చూపించిన మహానుభావుడని వారిని కొలుచుకుంటూ జరుపుకునే పండుగ తీజ్ పండుగని అన్నారు. శాంతినగర్ అంటే అన్ని మతాలకు అన్ని కులాలకు నిలయంగా ఉన్నారని ఏ కులం వాళ్ళు వాళ్ళ దేవుళ్లను పూజించుకుంటూ ఐక్యమత్యంతో కలిసి ఉండాలని ఈ ఆలయ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఇప్పుడు తక్షణమే ఆలయం పైకి వెళ్లడానికి రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తానని అన్నారు.గ్రామాల నుండి చింతకుంటకు విచ్చేసి ఇక్కడ కూడా తీజ్ ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషమైన విషయమని ఈ ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు బంజారా కమ్యూనిటీ హాల్ కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఇంకా మరిన్ని నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. గుడి కింద ఉన్న భాగంలో షెటర్లు నిర్మించుకోవడం కోసం భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా మైనార్టీ కమ్యూనిటీ హాల్ కోసం భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాల జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలత మహేష్ జెడ్పిటిసి పిట్టల కరుణ రవీందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడవేణి మధు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో రాజేష్ జిల్లా పరిషత్ ఆప్షన్ సభ్యులు షాబీర్ పాషా జమీలుద్దీన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ సమ్మయ్య మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు జయప్రకాశ్ రెడ్డి మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ వార్డు సభ్యులు సుజాత శ్రీకాంత్ పిట్టల విష్ణు సత్యం ఎండి నజీమా ఆలయ నిర్మాణ కమిటీ ముఖ్య నాయకులు భానోత్ మోహన్ నాయక్ దస్మీ బాయి పూజారులు విట్టల్ నాయక్ భాస్కర్ నాయక్ నాయకులు రవి నాయక్ సదానందం నాయక్ శ్రీనివాస్ నరసింహ నాయక్ గుగులోతు రామచందర్ బాల్ సింగ్ నాయక్ నాయక్ నిమ్మ నాయక్ రాజు నాయక్ సుధాకర్ నాయక్ కమలా బాయి లావణ్య భాయ్ దేవి బాయ్ జ్యోతిబాయ్ బాయ్ సువాలి లలిత మనీ బాయ్ నిర్మల బుజ్జి, సరోజన ,పార్వతి, సోజా జ్యోతి, బంజారా ఆడపడుచులు శివాని, అఖిల, రమ్య, సంగీత పాల్గొన్నారు




## మొక్కలు పంపిణీ చేస్తున్న మేయర్ నగరాన్ని పరిశుభ్రంగా మార్చడమే ప్రధాన లక్ష్యం

### -మేయర్ సునీల్ రావు

కరీంనగర్ ఆగష్టు 16(వాయిస్ టుడే )కరీంనగర్ నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రంగా మార్చడమే మా పాలకవర్గం ప్రధాన లక్ష్యం అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. హరితహారంలో భాగంగా మేయర్ సునీల్ రావు, కమిషనర్ సేవా ఇస్లావత్ తొమ్మిదో విడత హరితహారంకు శ్రీకారం చుట్టారు. బుధవారం 12వ డివిజన్ లో పర్యటించారు. వెంకటేశ్వర కాలనీలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణీ, స్థానిక కార్పోరేటర్ తోట రాములుతో కలిసి పూలు, పండ్ల మొక్కలను ఇంటింటికి మహిళలకు పంపిణీ చేయడంతో పాటు పలు నివాస గృహాల్లో యజమానులు, మహిళలతో కలిసి స్వయంగా మొక్కలు నాటారు. 12వ డివిజన్ లో దాదాపు 2వేల మొక్కలు పంపిణీ చేసి, మొక్కలు నాటి పిల్లల వలె సంరక్షించాలని మహిళలను కోరారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..కరీంనగర్ నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా మార్చాలని, ప్రభుత్వం సూచించిన ప్రకారం ప్రతి 10 శాతం గ్రీన్ బడ్జెట్ ను కేటాయించుకొని హరితహారం కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నట్లు తెలిపారు. హరిత నగరంగా మార్చడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ నాంపల్లి శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వర్ రావు, ఈఈ కిష్టప్ప, డీఈ ఓం ప్రకాష్, హరితహారం ఇన్ చార్జి నరేందర్ రావు, ఏఈ వాణి, డివిజన్ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం.అధ్యక్షుడు పిట్ల రామ్ గోపాల్ ఆధ్వర్యంలో చాప పిల్లల అవగాహన

ముస్తాబాద్ ఆగష్టు 16 (వాయిస్ టుడే ప్రతినిధి ) ముస్తాబాద్ మండలం వెంకట్రావు పల్లె గ్రామం లోని శ్రీ పెద్దమ్మ దేవాలయంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా మత్స్య శాఖ ఛైర్మెన్ చొప్పరి రాంచెంద్రం మరియు కార్యవర్గానికి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీలో నాణ్యమైన సీడ్ అందేవిధంగా కృషి చేస్తానని, శాస్త్రీ య పద్ధతుల్లో చేపలు ఎలా పెంచాలి అనే విషయాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించి, జిల్లాలో మహిళ మత్స్య శాఖ మార్కెట్ సొసైటీలు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుం టానని, సిరిసిల్ల జిల్లాలకు సంబంధించిన మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడేవిధంగా సబ్సిడీ ద్వారా ద్విచక్ర వాహనాలు, వలలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాణవెని లక్ష్మణ్,ముస్తాబాద్ మండల డైరెక్టర్ గాడిచెర్ల దేవయ్య,బీసీ స్టడీ సర్కిల్ చేయిర్మెన్ జెల్ల వెంకటస్వామి, గంభీరవుపేట డైరెక్టర్ గాడిచెర్ల శ్రీనివాస్,వి ఎస్ ఆర్ సి పిఅధ్యక్షులు చొక్కాల రాము, ఈ ఎక్స్. ఎంపిటీసీ.గజ్జెల రాజు మండల ఉప అధ్యక్షుడు చాడ శ్రీనివాస్,జెల్ల నర్సయ్య, మార్కంటి నర్సయ్య, అగ్గరం రాములు,రాంచెందరం ,రాజు,శేఖర్ మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## తీగల వంతన నిర్మాణం మూన్నాళ్ళ ముచ్చటేనా

### నెల గడవకముందే వంతెన పై నుండి రాకపోకలు నిలిపివేయడం సిగ్గుచేటు.

### ఎన్నికల్లో లబ్ధి కోసమే గంగుల నాన పాట్లు

### సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు




కరీంనగర్ ఆగష్టు 16(వాయిస్ టుడే )దేశంలోనే ఎక్కడ లేని విధంగా కరీంనగర్ నగరంలో తీగల వంతెన నిర్మించామని గొప్పలు చెప్పిన మంత్రి గంగుల కమలాకర్ హడావుడిగా శంకుస్థాపన మున్సిపల్ మంత్రి కేటీ రామారావు తో ప్రారంభించిన తీగల వంతెన రాకపోకలు మాత్రం నిలిపివేసి ప్రజలకు నానా ఇబ్బందులు పెడుతున్నారని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుట్టు చప్పుడు కాకుండా కోట్ల రూపాయల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు కాంట్రాక్టర్ పనులు చేసిన పట్టించుకోకపోవడం వల్ల కొంత భాగం దెబ్బతిన్నదని నిన్న 15వ ఆగస్టు సందర్భంగా సాంస్కృ తిక కార్యక్రమాలు, ఫుడ్ ఫెస్టివల్ అని పెట్టినటువంటి మంత్రి గంగుల నేడు కూడా రహదారి పూర్తిగా మూసివేయడం దారుణం అన్నారు. బిఆర్ఎస్ నేతలు కరీంనగర్లో ప్రభుత్వ రోడ్లను కూడా వారికి ఇష్టం అయినప్పుడు తెరిపించడం ఇష్టం లేనప్పుడు మూయించడం పట్లప్రజలు అసహ్యించుకుంటున్నారని రానున్న కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పక మానరని వారు ధ్వజమెత్తారు. నేటికీ తీగల వంతెనపై పోలీస్ పహారా ఏర్పాటు చేసి అటు నుంచి ఇటు ఇటు నుంచి అటు ఎవరిని వెళ్లనివ్వడం లేదు అని భారీ గేట్లు ఏర్పాటు చేశారని ఇది నియంత పాలనకు నిదర్శనమని వారు ఆక్రోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరంలో మంత్రి గంగుల కమలాకర్ తనకు ఇష్టం వచ్చినట్లువ్యవహ రిస్తున్నాడని ప్రజాభిష్టాన్ని కాకుండా తన వ్యక్తిగత ఎజెండానే నగరంలో నడిపిస్తున్నాడని ఇలాంటి పద్ధతి సరికాదని ఇప్పటికైనా కమలాకర్ వ్యక్తిగత ఆలోచనలు మానుకొని ప్రజల అభీష్టం మేరకు పని చేయాలని వారు హితవు పలికారు. టిఆర్ఎస్ నాయకులు కరీంనగర్ నగరంలో కోట్ల రూపాయల పనుల్లో నాణ్యత లేకున్నా నాసిరకం పనులు చేస్తున్న వారిపై చర్య తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అవినీతిపరులకు అండగా ఉంటూ పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా నడుస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అయిన చర్య వారు విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం చేసే ఇలాంటి ఎత్తుగడలను ప్రజలు నమ్మరని అన్నారు. తీగల వంతెన కింది భాగంలో నిర్మించినటువంటి చెక్ డాం నాసిరకంగా నిర్మించడం వల్ల దెబ్బతిన్నదని వారు ఆరోపించారు. నగరంలో నడుస్తున్న పనుల్లో పూర్తిగా నాసిరకం పనులే నడుస్తున్నాయని వీటిని పట్టించుకోవాల్సిన ఇంజనీరింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లకు కూడా బిల్లు చెల్లిస్తూ ఇంజనీరింగ్ అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే నాసిరకం పనుల నిర్మాణంపై, ఇంజనీరింగ్ అధికారుల అవినీతి,అక్రమాలపై ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు.



## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు16(వాయిస్ టుడే)ల తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండా చిరస్థాయిగా ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే దాసరి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఎన్నటికీ మరిచి పోలేరన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు,ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో ఛత్రపతి యువసేన సభ్యులు హరీష్, క్రాంతి, శ్రీనివాస్, అనిల్, అన్వేష్, వంశీ, వెంకటేష్, సుధాకర్, శంకర్, రవితేజ, అరుణ్, రాజేష్, కనుకేష్, రాహుల్, రాజు, రమేష్, సంపత్, అజయ్, అభిషేక్, చంద్రశేఖర్, కిరణ్, కుమార్, రవి, సాయి, చందు, రవీందర్, మహేష్, నరేందర్, అఖిల్,లు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, ఏఎంసీ ఛైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, కన్వీనర్ మైలారం నారాయణ, సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ ఆవుల వెంకటేష్, మాజీ సర్పంచ్ రాజ కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లంగి సదయ్య, బీఆర్ఎస్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.